**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.11-06-2018.**

# దోపిడీకి పాల్పడిన వ్యక్తి ఉహాచిత్రం - ఆచూకీ తెలుపగలరు

ది.9.6.18న రాత్రి సుమారు 10 గంటల సమయంలో పెనమలూరు మండలం, పెదపులిపాక గ్రామంలో ఒక ఇంట్లోకి చొరబడిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఒంటరిగా ఉన్న ముసునూరు సుజాతమ్మ (70 సం॥) అనే వృద్ధురాలిని పోలీసుల పేరుతో బెదిరించి దోపిడీకి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది.

జరిగిన సంఘటన గురించి బాధితురాలు ఇచ్చిన సమాచారంపై కేసు నమోదు చేసి పలు కోణాల్లో దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. బాధితురాలు చెబుతున్న సమాచారం ప్రకారం ఖాకీ యూనిఫారమ్ ధరించిన ఇద్దరు వ్యక్తులు పోలీసుల పేరుతో ఇంట్లోకి ప్రవేశించారు. ఇద్దరు అగంతకులు వృద్ధురాలిని సేవ పేరుతో పొగుడుతూ మాటల్లో పెట్టి కొద్దిసేపు ఇంట్లోనే గడపడం వలన బాధితురాలికి నిందితుల ఆనవాళ్ళు కొంత వరకు తెలిసి ఉంటాయనే కోణంలో విచారించడం జరిగింది. ఈ నేపథ్యంలో బాధితురాలు దోపిడీకి పాల్పడిన వ్యక్తుల్లో ఒక వ్యక్తి గురించి సూచన ప్రాయంగా చెప్పిన ఆనవాళ్ళ ఆధారంగా ఇద్దరు నిందితుల్లో ఒక నిందితుడి ఊహాచిత్రం పోలీసులు రూపొందించడం జరిగింది.

కావున పోలీసులు రూపొందించిన ఊహాచిత్రం ఆనవాళ్ళతో సరిపోలిన వ్యక్తి తారసపడినా, సమాచారం తెలిసినా వెంటనే ఈ క్రింద తెలియజేసిన ఫోన్ నంబర్లకు సమాచారం అందించి పోలీసు వారికి సహకరించాలని కోరుతున్నాము.

**సమాచారం అందిచవలసిన ఫోన్ నెంబర్లు :**

**1) పోలీస్ కంట్రోల్ రూమ్ డయల్ 100**

**2) పెనమలూరు ఇన్స్పెక్టర్ - 9490619468**

**3) సెంట్రల్ జోన్ ఏసిపి - 9440627035కు**

--- xx ---